# 19

# బబులోను: సముద్ర అరణ్యము

## (యెషయా 21:1-10)

యెషయా 21:1-10 వరకు బబులోను గురించిన ప్రవచనముతో నిండుకొనియున్నది (9వ వచనము చూడు). శాల్మనేశర్ V మరణించినప్పుడు అది క్రీ.పూ. 721 మెరోదక్బలదాను అష్షూరునకు స్వాతంత్ర్యాన్ని ప్రకటించాడు. క్రీ.పూ. 710లో సర్గోను II గొప్ప దండయాత్రచేసి ఆ పట్టణాన్ని తిరిగి పట్టుకున్నాడు. క్రీ.పూ. 701లో మెరోదక్బలదాను మరల స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొనడానికి ప్రయత్నించాడు. యెషయా 39:1-7లో దాఖలు చేయబడిన వివరణ అంతా యిదే. మెరోదక్బలదాను హిజ్కియా యొద్దకు దూతలు పంపించుట ద్వారా, యూదా, అష్షూరుతో పోరాటానికి తెరను తెరువబడింది. క్రీ.పూ. 695 సన్హెరీబు అనబడిన అష్షూరు రాజు ఒక అధ్యాయాన్ని లేవదీసి బబులోనును నాశనము చేశాడు.

ఏసర్హద్దోను యితను సన్హెరీబు కుమారుడు, తన పరిపాలన కాలములో తిరిగి బబులోనును కట్టించాడు (క్రీ.పూ. 681 నుండి 669). క్రీ.పూ. 7వ శతాబ్దము వరకు రాజ్యము, ప్రభుత్వము ఎంతో నెమ్మదిగా ఉంది. అది మూడు సంవత్సరముల వరకు అతని వశములో ఉన్నది. బబులోను రాజు ఎంతో కలత చెంది తన రాజభవనాన్ని అగ్నితో దహించేశాడు, ఆ మంటల్లో అతడును కాలిపోయాడు.

బబులోను ఎంతో శక్తివంతమైన రాజ్యముగా వెలసిల్లింది. ఆ తరువాత నెబోపోలాసార్ అష్షూరును ఓడించి రాజయ్యాడు.[1] బబులోను వారు అష్షూరు రాజదానిని నాశనము చేశారు. అది నీనెవె క్రీ.పూ. 612లో నెబోఫోలసారు కురుమాడైన నెబుకద్నెజరు క్రీ.పూ. 605లో పరిపాలించడానికి పూనుకున్నాడు. అతడు 57 సంవత్సరములు పరిపాలించి ప్రపంచములోకెల్లా ఎంతోగొప్ప రాజ్యముగా బబులోనును తీర్చిదిద్దాడు.[2] యితడొక్కడే ఎంతో శక్తివంతమైన ఆఖరి రాజు. 23 సంవత్సరముల అనంతరము కోరెషు అను పారసీక రాజు బబులోనును పట్టుకున్నాడు గాని దానిని నాశనము చేయలేదు. చివరకు బబులోను అంతరించిపోయ్యేవరకు పరిపాలించాడు.

> సముద్రతీరముననున్న అడవిదేశమును గూర్చిన దేవోక్తి
> -దక్షిణదిక్కున సుడిగాలి విసరునట్లు
> అరణ్యమునుండి భీకరదేశమునుండి అది వచ్చుచున్నది.
> కఠినమైనవాటిని చూపుచున్న దర్శనము నాకు అనుగ్రహింపబడియున్నది.
> మోసము చేయువారు మోసము చేయుదురు
> దోచుకొనువారు దోచుకొందురు,
> ఏలామూ, బయలుదేరుము
> మాద్యా, ముట్టడివేయుము
> వారి నిట్టూర్పంతయు మాన్పించుచున్నాను.
> కావున నా నడుము బహు నొప్పిగా నున్నది.
> ప్రసవించు స్త్రీ వేదనవంటి వేదన నన్ను పట్టియున్నది.

బాధచేత నేను వినలేకుండ నున్నాను.
విభ్రాంతిచేత నేను చూడలేకుండ నున్నాను
నా గుండె తటతట కొట్టుకొనుచున్నది
మహా భయము నన్ను కలవరపరచుచున్నది
నా కిష్టమైన సంధ్యవేళ నాకు భీకరమాయెను.
వారు భోజనపు బల్లను సిద్ధముచేయుదురు
తివాసీలు పరతురు అన్న పానములు పుచ్చుకొందురు.
అధిపతులారా, లేచి కేడెములకు చమురురాయుడి;

అతడు తనయొక్క రాజ్యము యొక్క ప్రత్యేకతను గురించి యింకా వెల్లడి చేయలేదు (1 వచనం). 9వ వచనముతో మాత్రమే బబులోను దేశము గుర్తింపబడింది. Edward J. Young యిలా అంటున్నాడు, "బబులోను ఒక సముద్ర అరణ్యములాంటిది." "యెషయా బబులోను అనునది గొప్ప నది ద్వారా తడుపబడుచున్నదని ఆలోచించాడు."[3]

"ఏలాము" మరియు "మాద్యా" (2 వచనం; 13:17 చూడు) ఈ రెండు బబులోను యొక్క నాశనానికి కారణాలయ్యాయి. ఈ రెండుకూడ బబులోనుకు తూర్పుగా ఉన్నాయి. దానిని యిప్పుడు ఇరాన్ అని పిలుచుచున్నారు. "ఒక దుర్మార్గుడు" మరియు "నాశనకారి" అనే మాటలో యుద్ధానికి దారితీసిన పరిస్థితులతో సమానమౌతున్నాయి.[4] "మూర్ఖుడు" (*habboged*) అనబడినవాడు ఎంతో "*అపనమ్మకంగా, మోసకరముగా* పనిచేసేవాడు – వివాహ సంబంధ బాంధ్యవ్యములోను మరియు ఆస్థిపాస్తుల హక్కు వ్యవహారాలలోను, నిబంధన నియమావళిలోను మరియు సహజమైన నడవడిలోను"[5] నడుచుకొనువాడని. "నాశన కారి" (*hashshoded*) అనే మాట "స్పష్టము చేయుట, బీభత్సవము కలిగించుట నాశనము చేయుటకు"[6] నిర్ణయించుకున్నవాడని అర్థం, యెషయా 16:4లో ఈ విధముగా అష్షూరును గురించి వివరించుట జరిగింది. అష్షూరుకు తూర్పుగా ఉన్న రాజ్యములను సమకూర్చి దీని నాశనానికి వాడుకొనబడిన రాజ్యాలకు ఉపయోగించబడింది.

యుద్ధములో జరిగిన భయంకర పోరాటాన్ని యుద్ధ దృశ్యాన్ని తద్వారా జరిగే నష్టాలను యెషయా ఎంతో చక్కగా వివరించాడు. "రోధన" అనేది ఒక "స్త్రీ ప్రసవించునప్పుడు" జరుగునది. భయము, భయాందోలన, వణకుట, అనునవి యెషయాకు సంభవించాయి (3, 4 వచనాలు). అతడు బబులోను గురించి దేవుడు మనకు చూపిస్తున్న వివరాలను బట్టి ఎంతగానో చలించిపోయాడు.

5వ వచనములో ఉన్న వివరణకు 3 మరియు 4 వచనాలతో ఉన్నదానికి కొంత వ్యత్యాసము కనబడుచున్నది. యిక్కడ ఒక పెద్ద విందు గురించి వివరించబడింది. అథితులు తినుచూ, త్రాగుచూ మత్తులైయున్నారు. అయినప్పటికి, యిక్కడ, ఈ వచనాలతో వాడబడిన పదములనుబట్టి వారు ఏదో "ఒక ఆందోళన, భయముతో ఇరుక్కుని యున్నట్లు అర్థమౌతుంది.' '[7] అంటే "లేవండి," "కవచాలు ధరించండి" అన్న ఆత్రుతతో ఉన్నట్లుగా, గ్రహించగలము. బెల్షస్సరు చేసిన పండుగ (దానియేలు 5) ఈ సందర్భానికి సరిగ్గా సరిపోతుంది, రాజులు అతని అధికారులు తిని త్రాగి తందనాలు ఆడుచున్నప్పుడు ఈ భయోత్పాతము కలిగింది గాని అప్పటికే సమయము చేయిజారి పోయింది.

ప్రభువు నాతో ఇట్లనెను.
–నీవు వెళ్లి కావలివాని నియమింపుము.
అతడు తనకు కనబడుదానిని తెలియజేయవలెను.
జతజతలుగా వచ్చు రౌతులును వరుసలుగా వచ్చు గాడిదలును
వరుసలుగావచ్చు ఒంటెలును అతనికి కనబడగా
అతడు బహు జాగ్రత్తగా చెవి యొగ్గి నిదానించి చూచును.
సింహము గర్జించునట్టు కేకలు వేసి
–నా యేలినవాడా, పగటివేళ నేను నిత్యమును
కావలి బురుజుమీద నిలుచుచున్నాను
రాత్రి అంతయు కావలి కాయుచున్నాను.
ఇదిగో జతజతలుగా రౌతుల దండు వచ్చుచున్నది అని చెప్పెను.
బబులోను కూలెను కూలెను
దాని దేవతల విగ్రహములన్నిటిని ఆయన నేలను పడవేసియున్నాడు
ముక్కముక్కలుగా విరుగగొట్టియున్నాడు అని చెప్పుచు వచ్చెను.
నేను నూర్చిన నా ధాన్యమా, నా కళ్లములో నూర్చబడినవాడా,
ఇశ్రాయేలు దేవుడును సైన్యములకధిపతియునగు
యెహోవావలన నేను వినిన సంగతి నీకు తెలియజెప్పియున్నాను.

6వ వచనం నుండి 8వ వచనమువరకు ప్రవక్త తనకివ్వబడిన విధి నిర్వహణను నిర్వహించుచున్నాడు. అతడు ఒక గోడపై నిలుచుండి రాబోవుచున్న విపత్తును గురించి ఆ పట్టణ ప్రజలకు తెలియజెప్పే కావలివానిగా ఉన్నట్టు గమనించగలము. ఒకవేళ కావలివాడు తన కర్తవ్యాన్ని నిర్వహించకుండ ఉంటే ఆ పట్టణానికి ఎంతో భయంకరమైన పరినామాలు సంభవించేవి. అదే విధముగా అపనమ్మకస్థుడైన ప్రవక్త ప్రజలపై గొప్ప విపత్తు సంభవించుటకు కారణభూతుడైయుండేవాడు.

చివరిగా పరిస్థితులు, కొందరు గుఱ్ఱములపై సవారిచేసుకుంటూ వస్తూ, బబులోను నాశనమైంది అను సందేశాన్ని తీసకొని వస్తున్నట్లుగా ఉంది, "... దాని దేవతల విగ్రహములన్నిటిని ఆయన నేలను పడవేసియున్నాడు" (9 వచనం). దాని విగ్రహాలు, దానిని కాపాడలేక పోయాయి. ఒక పాఠము యిక్కడ నేర్చుకోవాలి. దేవుడొక్కడే రక్షించుటకు సమర్థుడు. మానవుని గర్వము ప్రతి తరములోను గొప్ప బీభత్సానికి కారణమగుచున్నది.

ఈ యొక్క పదజాలములో ఉన్న ఉహాత్మక భావము "నేను నూర్చిన నా ధాన్యమా, నా కళ్లములో నూర్చబడినవాడా" (10 వచనం). పాత నిబంధన అంతటితో ఈలాంటి భావన, ఒక దేశముమీద మరొక దేశము ఏ విధముగా ప్రవర్తించి నష్టానికి కారణమయ్యాయో వివరించ బడింది.[8] యెషయా దేవుని ప్రజలకు దైవ సందేశాన్ని ఈ విధముగా హెచ్చరించి అందిస్తున్నాడు.

---

సూచనలు

[1]Homer Hailey, *A Commentary on Isaiah* (Grand Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 173-174 నుండి కొంత సమాచారం తీయబడింది. [2]ప్రఖ్యాతిగాంచిన హాంగింగ్ గార్డన్స్ (వ్రేలాడుతున్న ఉద్యానవనం) మరియు ఇష్టార్‌గేటు ఈ కాలంనాటివి. [3]Edward J. Young, *The Book of Isaiah,* vol. 2, The New International Commentary on the Old Testament

(Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1969), 60. [4]John N. Oswalt, *The Book of Isaiah, Chapters 1-39,* The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 391. [5]Francies Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1972), 93. [6]Ibid., 994. [7]Oswalt, 394. [8]ఆమోసు 1:3; మీకా 4:12; 2 రాజులు 13:7 చూడు.

---

## వాక్యభాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

---

### ❖❖❖ బాధలనుండి ఉద్భవించిన పాఠాలు ❖❖❖ (21:1–10)

బబులోను గురించి ఈ దేవోక్తి యెషయా పై ఎంతో ఒత్తిడి కలిగించింది. ఇదంతా కూడ ఓ ప్రసవ వేదనతో బాధపడుచున్న ఓ స్త్రీ వలె ఉన్నది “కఠినమైనవాటిని చూపుచున్న దర్శనము” (2 వచనం). అతడు ఈ దృశ్యాన్ని చూచి చలించిపోయాడు. అతనిపైకి ఎంతో భయము దిగివచ్చింది. యెషయాకు యింత ఆందోళన బాధ ఎందుకు కలిగిందో అని మనకు చెప్పబడలేదు. కాని భయంకరమైన దుష్ట దేశమును గురించిన ఆ ప్రవచనము మనకు బయలుపర్చుతుంది.

*మొదటిగా, దేవుని యొక్క ఉగ్రత ఆయన తీర్పు అందరిపైకి వస్తుంది. కాని ఎటువంటి గొప్ప దేశమైనా ఆ దేశము కూడ దేవుని తీర్పునుండి తప్పించుకోలేదు.* బబులోనును, ఆక్రమించుకొనవలసినదిగా ఏలాముకు మరియు మాదియాకు దేవుడు ఆజ్ఞాపించాడు. దేవుడు తనయొక్క తీర్పు దినమును అమలు చేయుటకు అన్య దేశములను వాడుకున్నాడు. ప్రతి వ్యక్తి ప్రవచనములోని ప్రతి దేశము వారి వారి పాపాలను గురించి దేవునికి లెక్క అప్పగించునట్లుగా చేయగలడని విధితమగుచున్నది.

*రెండవదిగా, ఎవరైతే పాపము చేస్తారో వారికి శిక్ష తప్పక దిగివస్తుంది.* పాపమును పట్టుకున్న వాస్తవాలు చివరికి వారి జీవితములు కాలిపోవుచున్నవి. ఎవరైతే పాపాన్ని వెంటాడి పట్టుకుంటారో వారిని అది నిలువునకాల్చేస్తుంది. ఎవరైన దుష్టకార్యములు అనుసరించినట్లైతే ఆ దుష్టకార్యాలే వారిని అంతము చేస్తాయి. ఎవరైనా యితరులకు అన్యాయము చేస్తే, చేసి ఉంటే, వారు తీర్పును ఎదురుకొనవలసి వస్తుంది. సొలొమోను యిలా వ్రాసాడు, “ఒకడు తన ఒడిలో అగ్ని నుంచుకొనినయెడల వాని వస్త్రములు కాలకుండునా?” (సామెతలు 6:27).

*మూడవదిగా, పాపము యొక్క ఆనందము ఎంతో కాలము కొనసాగదు సుమా.* బబులోను గొప్ప విందును చేసుకుంటున్నట్లు చిత్రీకరించబడింది. మరియు తన శక్తి సామర్థ్యములపై తన భోగభాగ్యాలను చూసుకొని మురిసిపోతున్నట్లుగా ఉన్నది. ఆకస్మాత్తుగా, దేవుడే సూచించినట్టుగా శత్రువు వచ్చి దాన్ని నాశనము చేసినట్లుగా ఉన్నది. వారి యొక్క ఆనందపరవళ్ళు అను మంచు దేవుని సత్యమనే సూర్యుని వెలుగుకు కరిగిపోయినట్లుగా ఉన్నది. హెబ్రీయులకు 11:25లో క్షణిక కాలము ఉండే పాపాల వైభోగాలు ఎలా అంతరించిపోతాయో వివరించబడింది. ఈ ప్రవచనం, మరియు జీవితం యిది యిలానని

రుజువు చేస్తున్నాయి.

*నాల్గవదిగా, ఆయన పాపాన్ని ఏ విధముగా ద్వేషిస్తాడో అన్నది ఎంతో వర్ణణతో కూడినదిగా ఉన్నది.* చరిత్ర కూడ దేవుని కార్యాలను వివరిస్తూ కొన్ని సత్యాలను బయలుపరుస్తుంది. మొదటిగా జలప్రళయము తరువాత సొదొమ గొమొఱ్ఱాల నాశనం మరియు ప్రస్తుతము బబులోను యొక్క నాశనము ద్వారా మనము గ్రహించగలము. ఎవరైనా సరే ఈ దైవోక్తులను గురించి చదివేవారు, దేవుని నీతి తీర్పు గురించి తప్పకా ఒప్పుకోక తప్పదు.

బహుశ యెషయా అనుభవించిన ఆవేధన ఈ ప్రవచనము యొక్క ప్రాముఖ్యతను వ్యక్తపరుస్తుంది. మనము ఏ విధముగా కూడ ఈ పాఠాలను నేర్చుకోక తప్పదు: ఎవరైనా సరే అవి రాజ్యాలైనా, దేశాలైనా, అందరూ తీర్పుతీర్చబడుదురు; పాపము చేసే ప్రతివారిని, ఆ పాపము కాల్చివేస్తుంది; పాపముగాని, పాప విలాసాలుగాని ఎన్నటికి ఎంతో కాలము కొనసాగదు; మరియు పాపముయెడల దేవునికి ఉన్న వైఖరిని అనుమానించరాదు. యింతకు ముందు ఈ పాఠములను నేర్చుకొననియెడల మనమెన్నో పాఠములను ఈ దేవోక్తివలన నేర్చుకొనవచ్చును.